SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 37 | శుక్రవారం, 26 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 37 | FRIDAY, JUNE 26, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## పాస్‌పోర్ట్ రుసుముల పెంపు

- 14 ఏళ్ల అనంతరం పెంచిన కేంద్రం
- స్టాండర్డ్ పాస్‌పోర్టు ఫీజు-రూ.2,500
- తత్కాల్ విధానంలో అయితే-రూ.5,000
- వచ్చే నెల ఒకటో తేదీ నుంచి అమలు

2

# జలజగడాలకు చెక్!

## తుంగభద్ర సమస్యలపై హైలెవల్ కమిటీ

- కేంద్రం ఆప్షన్లు ఇస్తుంది.. మంచివి ఎంచుకోండి
- జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సూచన
- దేశంలో డ్యాంల పూడికతీతకు భారీ ప్రణాళిక
- దీంతో తుంగభద్ర సామర్థ్యం 30% పెరుగుతుంది
- పరస్పర సహకారంతోనే తుంగభద్రకు 33 కొత్త గేట్లు
- నదుల లింకింగ్‌తో భారత్ ఏకతాటిపైకి: పాటిల్
- ఐకమత్యంతోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం
- ఇచ్చిపుచ్చుకుంటేనే ప్రయోజనం: చంద్రబాబు
- తుంగభద్ర గేట్ల ఆధునికీకరణతో 3 తరాల నీటి సమస్యకు పరిష్కారం: రేవంత్
- రైతుల కోసం సమన్వయంతో పనిచేస్తాం: డీకే శివకుమార్



**బళ్లారి/అమరావతి, జూన్ 25 (వార్త వేదిక సూర్య):** తుంగభద్ర నదీ జల వివాద పరిష్కారం కోసం కేంద్రం నేతృత్వంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సీనియర్ అధికారులతో 'హైలెవల్ కమిటీ (ఉన్నత స్థాయి కమిటీ)' వేస్తామని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ప్రకటించారు. ఈ కమిటీ 100 రోజుల్లోగా జల వివాదాల పరిష్కార చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. దాదాపు 70 ఏళ్లుగా తుంగభద్ర నీటి కోసం వివాదాలు నెలకొన్న నేపథ్యంలో వాటిని పరిష్కరించడానికి జలశక్తి మంత్రి చొరవ చూపారు. తుంగభద్ర డ్యాంకు ఏర్పాటు చేసిన కొత్త క్రస్ట్ గేట్లను పాటిల్ గురువారం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, డీకే శివకుమార్, ఎ.రేవంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. తొలుత 17, 18, 19, 20వ నంబరు గేట్ల వద్ద పూజలు నిర్వహించి.. జాతికి అంకితం చేశారు. అనంతరం డ్యాం దిగువన కొప్పళ జిల్లా మునిరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఏపీ, కర్ణాటక నుంచి పెద్దసంఖ్యలో రైతులు తరలివచ్చారు. తుంగభద్ర సంబంధిత వివాదాల పరిష్కారం కోసం కేంద్రం సీనియర్ అధికారులతో త్వరలోనే ఉన్నత స్థాయి కమిటీ వేస్తుందని పాటిల్ తెలిపారు. ఈ కమిటీ కొన్ని ఆప్షన్లు ఇస్తుందని.. వాటిలో ప్రయోజనం చేకూర్చేవాటిని ఆయా రాష్ట్రాలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ ప్రతిపాదనను ముగ్గురు సీఎంలు స్వాగతించారు. దేశవ్యాప్తంగా మిగతా 2లో..

# గంట ఎక్కువ పని చేయండి!

- ఎగ్గొట్టే వాళ్లతో పన్నులు కట్టించండి.. ముఖ్యమంత్రి సీట్లో మీ సోదరుడున్నాడు
- మీ కష్టాల్లో ప్రభుత్వం తోడుంటుంది.. కలిసి రాష్ట్రాన్ని నంబర్ 1గా నిలబెడదాం
- నన్ను రేవంతన్న అంటేనే సంతోషం.. పీఆర్సీ త్వరలో అమలు చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు.. ఉద్యోగుల బీమా పథకం ప్రారంభం




**హైదరాబాద్, జూన్ 25 (వార్త వేదిక సూర్య):** ఉద్యోగుల విశ్వాసమే తమ బలం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా ఒక గంట అదనంగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. మీ సోదరుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నారని, అందరం కలిసి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో గురువారం ఆయన ఉద్యోగుల ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉద్యోగులకు బీమా రక్షణ గురించి ఉప ముఖ్యమంత్రి భట్టి తన వద్దకు వచ్చి చెప్పినపుడు సాధ్యమవుతుందని నమ్మలేదన్నారు. సింగరేణిలో తొలుత అమలు చేద్దామని ఆయన సూచించారని, కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.1.20 కోట్ల వరకు బీమా వస్తుందని చెప్పారని వెల్లడించారు. కార్మికుడు, ప్రభుత్వం పైసా చెల్లించకుండా ఈ పథకం ఎలా సాధ్యం అవుతుందని తాను ప్రశ్నించానన్నారు. భట్టి ఉద్యోగుల వేతనాల లావాదేవీలు నిర్వహించే బ్యాంకర్లతో మాట్లాడి ఇందుకు ఒప్పించారని చెప్పారు. 45 మంది సింగరేణి మిగతా 2లో..

# వెనెజువెలాలో పెను భూకంపం

- శిథిలాల కింద వేల మంది.. భారీ సంఖ్యలో మృతులు
- నిమిషంలోనే 2 భారీ ప్రకంపనలు.. కరాకస్, లా గువైరాల్లో విధ్వంసం
- కుప్పకూలిన భవనాలు.. దెబ్బతిన్న విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు
- 164 మృతదేహాల గుర్తింపు.. వేలాది మందికి గాయాలు
- 28 వేల మంది ఆచూకీ తెలియట్లేదంటూ ప్రత్యేక సైట్‌కు అభ్యర్థనలు



**కరాకస/న్యూఢిల్లీ, జూన్ 25:** సెలవు రోజు.. సాయంత్రం.. అంతా సందడిగా గడుపుతున్న సమయం.. ఒక్క నిమిషం.. కేవలం ఒకే ఒక్క నిమిషం.. వరుసగా రెండు భారీ ప్రకంపనలు.. ఎటు చూసినా విధ్వంసం.. పేకమేడల్లా కూలిన ఇళ్లు, భవనాలు.. దెబ్బతిన్న విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు.. జనం హాహాకారాలు.. శిథిలాల కింద నుంచి వినిపిస్తున్న ఆర్తనాదాలు.. వారి పరిస్థితిని తలచుకుంటూ కుటుంబ సభ్యుల రోదనలు.. ఎలాగోలా కాపాడుకునేందుకు హడావుడిగా ప్రయత్నాలు.. వెనెజువెలాలో సంభవించిన భారీ భూకంపం దృశ్యాలివి. ఈ విషాదంలో వందలాది మంది మరణించగా, వేలాది మంది గాయపడ్డారు. శిథిలాల కింద వేలాది మంది చిక్కుకున్నారు. దీనితో ప్రాణనష్టం భారీగా ఉండే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. గల్లంతైన, ఆచూకీ తెలియనివారి కోసం వెనెజువెలా నిర్వహించే వెబ్‌సైట్‌కు.. భూకంపం తర్వాత గురువారం రాత్రి వరకల్లా 28 వేల మందికిపైగా కనిపించడం లేదంటూ అభ్యర్థనలు అందాయి. భూకంపంతో లా గువైరా ప్రాంతం, రాజధాని కరాకస్ అతలాకుతలం కాగా, మోరన్, ఫాల్కన్ తదితర పట్టణాల్లోనూ తీవ్ర నష్టం జరిగింది. వందలాది భవనాలు కూలిపోయాయి. వేలాది భవనాలు బీటలువారి కూలిపోయే మిగతా 2లో..

# 27న భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం

- ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి పనులు
- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం
- పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ఇళ్లు
- క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్లు
- జూన్ 28లోగా లొకేషన్ల ఖరారు
- జూలై మొదటి వారంలో బ్రోచర్ విడుదల



**హైదరాబాద్, జూన్ 25 (వార్త వేదిక సూర్య):** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా ఖ్యాతి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు ఈ నెల 27వ తేదీన శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార/పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, భద్రాచలం ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆగమశాస్త్ర నియమాలను కచ్చితంగా పాటిస్తూ ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. భద్రాచలం ఆలయ వైభవం, ఆధ్యాత్మికతకు ఎటువంటి భంగం కలగకుండా, సంప్రదాయ శిల్పకళను ప్రతిబింబించేలా రాతి నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. రాబోయే రెండు వందల సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ తరాలకు కూడా ఆదర్శంగా నిలిచే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సంకల్పించారని ఈ మేరకు ఈ నెల 27వ తేదీన ఆలయ పునరుద్ధరణ పనులను అధికారికంగా ప్రారంభించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోనే పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. మిగతా 2లో..

# స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి

- అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**మంత్రాలయం, జూన్ 25 (వార్త వేదిక సూర్య):** మరో మూడు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించాలని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు శ్రేణులకు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవరంలో తెదేపా శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. కర్ణాటకలోని హోసపేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం సీఎం మాధవరం చేరుకున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రాలయం తెదేపా ఇన్‌ఛార్జ్ రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మన ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలి. తెదేపా నాయకులు నిరంతరం ప్రజల్లో ఉండాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన వారిని అక్కున చేర్చుకుంటా. ఓడిపోయిన వారిని పక్కన పెట్టేస్తా. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి. మంత్రాలయం వైకాపా ఎమ్మెల్యే చిచ్చు పెడుతున్నారు.. ఆయనకు బుద్ధి చెబుతాం. మిగతా 2లో..



# రాష్ట్రపతితో హోంమంత్రి అమిత్ షా భేటీ

- మంత్రివర్గ విస్తరణపై జోరందుకున్న ఊహాగానాలు

2లో..

# ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదు?

- బకాయిలపై ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్న
- ప్రైవేట్ యాజమాన్యాలకు స్వల్ప ఊరట
- ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపైనా విచారణ
- స్పీకర్ తీర్పు కాపీలను సమర్పించాలని ఆదేశం



**హైదరాబాద్, జూన్ 25 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ హైకోర్టు లో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు స్వల్ప ఊరట లభించింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయొద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్9లోని కొన్ని నిబంధనలపై హైకోర్టు స్టే విధించింది. మంగళవారం వరకు స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ హైకోర్టు పలు వ్యాఖ్యలు చేసింది. 'ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయలేదు. విరు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల నుంచి యాజమాన్యాలు వసూలు చేయొద్దంటే కళాశాలను వారు ఎలా నడుపుతారు? రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బ్జడెట్ కేటాయించారు?పెండింగ్ బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారు?' అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వం తరపు న్యాయవాది స్పందిస్తూ ఆగస్ట్ 15లోపు బకాయిలు చెల్లిస్తామని బదులిచ్చారు. అలా జరిగితే తమ పిటిషన్లు కూడా వెనక్కి తీసుకుంటామని ప్రైవేట్ కళాశాలల తరపు న్యాయవాది చెప్పారు. ఇదే అంశంలో విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు మిగతా 2లో..

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
26 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 37
Follow:

## స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

2029 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. అధికారం ఉంది కదా అని నేతలు ప్రజలకు అందుబాటులో లేకపోతే వారికి దూరమవుతారు. మంత్రాలయం తెదేపాలో అసమ్మతి, విభేదాలు లేకుండా అందరూ ఒక్కతాటిపైకి వచ్చి గెలుపుకోసం పని చేయాలని చంద్రబాబు సూచించారు.

## రాష్ట్రపతితో హోంమంత్రి అమిత్ షా భేటీ

న్యూఢిల్లీ, జూన్ 25: రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తాజాగా భేటీ అయ్యారు. రెండు రోజుల క్రితమే ప్రధాని మోదీ రాష్ట్రపతిని కలిశారు. ఈ నేపథ్యంలో నేడు అమిత్ షా కూడా రాష్ట్రపతితో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ ఖాయమన్న టాక్ ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తోంది. జార్జ్ కురియన్, రవనీత్ సింగ్ బిట్టుల రాజ్యసభ పదవీకాలం ముగియడంతో కేంద్ర కేబినెట్‌లో ఖాళీలు ఏర్పడ్డాయి. మరోవైపు, కేంద్ర మంత్రులుగా ఉన్న కొందరు సీనియర్ నేతలకు రాష్ట్రాల పార్టీ అధ్యక్ష బాధ్యతలను బీజేపీ అప్పగించింది. ఈ నేపథ్యంలో వీరు త్వరలోనే మంత్రి పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక రాబోయే పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, సామాజిక సవికరణల ఆధారంగా కొత్త వారికి కేబినెట్‌లో చోటుదక్కే అవకాశం ఉంది. శివసేన (షిండే వర్గం), జేడీయ వంటి కూటమి పక్షాల నుంచి అదనపు మంత్రి పదవుల కోసం కేంద్రంపై ఒత్తిడి పెరుగుతోందని సమాచారం. ఈ నేపథ్యంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల లోపే కేబినెట్ విస్తరణ పక్రియను పూర్తి చేసేలా మోదీ‘షా ద్వయం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. జులై 20 తరువాత పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

## ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదు?

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. విద్యార్థుల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అటు ప్రభుత్వం, ఇటు కళాశాలల యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారన్నారు. ఈ బకాయిలతో విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోర్టును కోరారు. మంగళవారం అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని ప్రభుత్వం తరఫు న్యాయవాది చెప్పారు. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి ఉన్నత న్యాయస్థానం వాయిదా వేసింది.

### ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపైనా విచారణ

పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆరఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. గతంలో ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పలువురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు పరిశీలించింది. విచారణ సందర్భంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పు కాపీలను కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. అలాగే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలతో పాటు స్పీకర్ కూడా తమ కౌంటర్ దాఖలు చేయాలని మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇంతకుముందు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో కేసు విచారణను వాయిదా వేస్తూ తదుపరి విచారణను జూలై 22కు నిర్ణయించింది.

## ‘సర్’పై రాజకీయాలు తగవు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాజ్యాంగబద్ధమైన సర్ పక్రియను రాజకీయం చేయొద్దని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ’సర్ పక్రియ ఒక చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన పక్రియ మాత్రమేనని, దీనిని ఏ ఒక్కరూ రాజకీయ కోణంలో చూడకూడదన్నారు. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. ’సర్ అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దేశవ్యాప్తం గా జరిగే ఒక నిరంతర పక్రియ అని పేర్కొ న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అదే సమయంలో నకిలీ లేదా అక్రమ ఓట్లను తొలగించి ఓటర్ల జాబితాను పారదర్శకంగా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశ మని వివరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో, క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ఈ సవరణలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని, దీనిపై కొన్ని రాజకీయ పక్షాలు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని కిషన్‌రెడ్డి హితవు పలికారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ పక్రియపై కావాలనే అపోహలు సృష్టిస్తూ, ప్రజలను, అధికారులను గందరగో ళానికి గురిచేస్తున్నాయని ఆయన మండిపడ్డా రు.

# జలజగడాలకు చెక్!

(మొదటి పేజీ తరువాయి)



అనేక ఆనకట్టల్లో 15 శాతానికి పైగా పూడిక పేరుకుపోయిందని, దీంతో నీటినిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయిందని పాటిల్ చెప్పారు. సమస్య శాశ్వత పరిష్కారానికి పూడిక తొలగింపు కోసం కేంద్రం సొంత నిధులతో త్వరలో భారీ ప్రణాళిక అమలు చేయనుందని తెలిపారు. దీని అమలు బాధ్యతను రాష్ట్రాలు చేపట్టాల్సి ఉంటుందని చెప్పారు. తుంగభద్ర జలాశయంలో కూడా 15శాతానికి పైగా పూడిక పేరుకుపోయిందని.. విజయవంతంగా పూడిక తీస్తే నీటి నిల్వ సామర్థ్యం 25 నుంచి 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక మధ్య జల వివాదాలు ఉన్నప్పటికీ.. తుంగభద్ర డ్యాం గేట్ల ప్రారంభో త్సవానికి ముగ్గురు సీఎంలూ ఒకే వేదికపైకి వచ్చారని, సహకార భావంతో ముందుకు సాగడం చరిత్రాత్మక పరిణామమని పాటిల్ తెలిపారు. పరస్పర సహకారం, ఆర్థిక మద్దతుతోనే తుంగభద్ర జలాశయానికి అత్యవసరంగా 33 నూతన గేట్లను అమర్చడం సాధ్యమైందని గుర్తు చేశారు. నదీ జలాల విషయంలో ఉత్తరాది రాష్ట్రాలు సమన్వయంతో.. సామరస్యపూర్వకంగా వివాదాలకు తావులేకుండా పరిష్కరించుకుంటున్నాయని పాటిల్ వివరించారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ నదీ జలాల ను పారిస్తున్నాయని చెప్పారు. కొన్ని రాష్ట్రాలు నేరుగా పైపుల ద్వారా పొలాల్లోకే నేరుగా సాగునీటి ని తీసుకువెళ్తూ రెండు పంటలు పడిస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు కూడా కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకుంటూ నదుల అనుసంధాన పథకాన్ని చేపట్టేందుకు ముందుకు రావాలని పాటిల్ సూచించారు.తమకొక రాష్ట్రం ఎక్కువ కాదు.. మరో రాష్ట్రం తక్కువా కాదని స్పష్టం చేశారు. రాష్ట్రాలు బాగుపడితేనే దేశం అభివృ ద్ధి సాధిస్తుందని కేంద్రం బలంగా నమ్ముతోందన్నారు.

### మూడు రాష్ట్రాల ఐక్యత: శివకుమార్

తుంగభద్ర పరివాహక ప్రాంత రైతుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఐక్యంగా ఉండాలని చరిత్రాత్మక నిర్ణయానికి వచ్చాయని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సభలో అన్నారు. ‘జలవనరుల శాఖ చరిత్రలో ఈ రోజు ఒక మైలురాయి. మన నీరు-మన హక్కు అనే భావనతో మూడు రాష్ట్రాల రైతుల సంక్షేమాన్ని కాపాడే దిశగా ఈ సమావేశం జరిగింది. తుంగభద్ర డ్యాం 19వ గేటు కొట్టుకుపోవడంతో ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టింది. కొద్ది రోజుల్లోనే స్టాప్‌లాక్‌ను అమర్చింది. భవిష్యత్‌లో డ్యాం భద్రతను దృష్టిలో ఉంచుకుని మొత్తం 33 స్పిల్‌వే గేట్లను మార్చే సాహసోపేత నిర్ణయం తీసుకున్నాం. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక నాయకత్వం కలిసి రైతుల ప్రయోజనాల కోసం ఒకే వేదికపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం దేశ చరిత్రలో అరుదైన ఘట్టం. రైతులకు జీతం లేదు, పదోన్నతి లేదు, పెన్షన్ లేదు అయినా దేశానికి అన్నం పెడుతున్నారు. అలాంటి రైతుల సంక్షేమం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత’ అని చెప్పారు. ‘బెంగళూరు సహజసిద్ధంగా అభివృద్ధి చెందిన నగరం. ఇక్కడి వాతావరణం, లాజిస్టిక్స్ నగరాభివృద్ధికి దోహదపడ్డాయి. కానీ హైదరాబాద్ పరిస్థితి అలా కాదు. ఆ నగరాన్ని చంద్రబాబు పట్టుదల, అనుభవం, దూరదృష్టితో ఐటీతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు’ అని సీఎం డీకే శివకుమార్ ప్రశంసించారు. కొత్త గేట్ల ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు కర్ణాటక వెళ్లిన చంద్రబాబు హోస్పేట్‌లోని ఐఆర్బీ అతిథిగృహంలో శివకుమార్, రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శివకుమార్ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాను, చంద్రబాబు ఇద్దరం యువజన కాంగ్రెస్ నుంచి వచ్చిన వారిమేనని.. ఆయన పోరాటస్ఫూర్తి, పట్టుదల, దూరదృష్టి గురించి పలు సందర్భాల్లో తాను మాట్లాడుతుంటానని చెప్పారు. కేంద్ర మంత్రి పాటిల్ సైతం.. దేశంలో అభివృద్ధిపై దృష్టి సారించిన నాయకుల్లో చంద్రబాబు ముందువరుసలో ఉంటారని చెప్పారు. తుంగభద్ర డ్యాంకు యుద్ధప్రాతిపదికన కొత్త క్రస్ట్‌గేట్లను అమర్చడంపై ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపారని, లేకుంటే ఈ క్రస్ట్ గేట్ల అమరిక మరో నాలుగైదేళ్లు ఆలస్యమయ్యేదని ఇంజనీరింగ్/గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు అన్నారు. తుంగభద్ర డ్యాంపై ఆయన మాట్లాడారు. మరో 50 ఏళ్ల వరకూ డ్యాంకు ఎటువంటి ఇబ్బందీ తలెత్తదని భరోసా ఇచ్చారు. దక్షిణాదిలో ఏ ప్రాజెక్టుకూ 60అడుగుల వెడల్పు గల గేట్లు లేవన్నారు.

# వెనెజువెలాలో పెను భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

దశలో ఉన్నాయి. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. పలు ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడ్డాయి. వెనెజువెలాలో బుధవారం సెలవురోజు.. అంతా సందడిగా గడుపుతున్నారు. సాయంత్రం 6.04 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున 3.30 గంటలకు) రిక్టర్ స్కేల్‌పై 7.2 తీవ్రతతో ఒక్కసారిగా భూమి కంపించింది. ఆ ప్రకంపనలు ఆగీ ఆగకముందే కేవలం నిమిషంలోపే మరింత ఉధృతంగా 7.5 తీవ్రతతో మరో భారీ భూకంపం వచ్చింది. ఇళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లు.. ఇలా ఎక్కడ, ఎలా ఉన్నవాళ్లు అలా బయటికి పరుగెత్తారు. రెండు భారీ భూకంపాల తర్వాత కూడా స్వల్పస్థాయి ప్రకంపనలు కొనసాగాయి. దీనితో ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఆందోళనతో బుధవారం రాత్రంతా వీధుల్లో, పార్కుల్లో, రోడ్ల పక్కన పార్క్ చేసిన కార్లలో ఉండిపోయారు. వెనెజువెలా రాజధాని కరాక్సలోని సిమోన్ బొలివర్ ప్రధాన విమానాశ్రయం దెబ్బతినడంతో మూసివేశారు. భూకంపంతో గురువారం మధ్యాహ్నం వరకు 164 మృతదేహాలను వెలికితీశామని, 971 మంది గాయపడ్డారని వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్ వెల్లడించారు. శిథిలాల తొలగింపు, సహాయక చర్యలు వేగంగా సాగుతున్నట్టు తెలిపారు. వెనెజువెలాలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. దెబ్బతిన్న ఇళ్లు, ఆస్పత్రుల పునర్నిర్మాణం కోసం వెంటనే సుమారు రూ.1,890 కోట్ల (200 మిలియన్ డాలర్లు)తో ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. వెనెజువెలాలో గత వందేళ్లలో సంభవించిన అతి భారీ భూకంపం ఇదే కావడం గమనార్హం. ఈ ప్రకంపనల తీవ్రత వెనెజువెలాతోపాటు చుట్టుపక్కల ఉన్న కొలంబియా, బ్రెజిల్ సహా పలు దేశాల్లోనూ కనిపించింది. కరాక్సకు 1,700 కిలోమీటర్ల దూరంలోని బ్రెజిల్ పట్టణాలు మనౌస్, బెలెం, మకాపాలలో జనం ఇళ్లలోకి బయటికి పరుగెత్తారు. భూకంపంతో వెనెజువెలాలోని తీర ప్రాంత పట్టణం లా గువైరాలో తీవ్రస్థాయిలో విధ్వంసం జరిగింది. పెద్ద సంఖ్యలో భవనాలు కూలిపోయాయి. దీనితో లా గువైరాను ‘విపత్తు ప్రాంతం (డిజాస్టర్ జోన్)’గా ప్రకటించి.. భారీ స్థాయిలో సహాయక చర్యలు చేపట్టారు. తీరానికి సమీపంలో ఉన్న ప్రముఖ ‘హోటల్ ఎడ్వర్డ్’ పూర్తిగా కుప్పకూలి, శిథిలాల దిబ్బగా మారిపోయింది. ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఉండే ఈ పది అంతస్తుల భవనంలో పార్టీలు, సమావేశాలు ఎక్కువగా జరుగుతుంటాయని.. అందులో ఎంతమంది చిక్కుకుపోయారో తెలియదని వెనెజువెలా అధికారులు తెలిపారు. ఇక ఆస్ప త్రులు కూడా దెబ్బతినడం, విద్యుత్ సరఫరా లేకపోవడంతో క్షతగాత్రులకు చికిత్స అందించడంలో ఇబ్బంది ఎదురవుతోంది. లా గువైరాలో ఆస్పత్రుల బయట, వీధుల్లోనే చికిత్సలు అందిస్తున్న దృశ్యాలు కలిచివేస్తున్నాయి. చాలా చోట్ల విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో.. ఏం జరుగుతోందో, తమవారి పరిస్థితి ఎలా ఉందో తెలియక ప్రజలు ఆందోళనలో చిక్కుకుపోయారు. భూకంపంతో అతలాకుతలమైన వెనెజువెలాను ఆదుకోవడానికి ప్రపంచ దేశాలు ముందుకొచ్చాయి. భూకంపంపై సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలను, వైద్య సామగ్రి, మందులను వెనెజువెలాకు పంపినట్టు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటించారు. ఈక్వెడార్, ఖతార్, మెక్సికో, ఎల్ సాల్వెడార్ తదితర దేశాలు సహాయక బృందాలను, మానవతా సాయాన్ని వెనెజువెలాకు పంపాయి. 85 రెస్క్యూ బృందాలను పంపుతున్నట్టు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మేక్రాన్ తెలిపారు. వెనెజువెలాకు అవసరమైన సాయం అందజేస్తామని చైనా, స్పెయిన్, కొలంబియా తదితర దేశాలు ప్రకటించాయి. కాగా, వెనెజువెలాలో భూకంపం, ప్రాణ ఆస్తి నష్టంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెనెజువెలా ప్రజలకు సానుభూతి ప్రకటించారు. వెనెజువెలాలో వచ్చిన భూకంపాల్లో.. తొలి భూకంప కేంద్రం వెనెజువెలా తీరప్రాంత పట్టణం మోరన్‌కు పశ్చిమంగా 22 కిలోమీటర్ల లోతులో, రెండో భూకంప కేంద్రం అదే పట్టణానికి నైరుతి దిశలో 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు అమెరికా జియాలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించింది. రెండూ కూడా కేవలం 39 సెకన్ల తేడాతో రిక్టర్ స్కేల్‌పై 7.2, 7.5 స్థాయిలో వచ్చాయని తెలిపింది. ఇలా వెంటవెంటనే రావడాన్ని ‘డబ్లెట్’ భూకంపంగా పేర్కొంది. సాధారణంగా 30 నుంచి 60 కిలోమీటర్ల వరకు లోతులో భూకంప కేంద్రాలు ఉంటుంటాయి. వాటితో ఉపరితలంపై పెద్దగా ప్రభావం ఉండదు. లోతు తగ్గినకొద్దీ ప్రభావం పెరుగుతుంది. ఇప్పుడు వెనెజువెలాలో వచ్చిన రెండో ప్రకంపన కేంద్రం కేవలం 10 కిలోమీటర్ల లోతులో ఉండటం, అదీ డబ్లెట్ భూకంపం కావడంతో నష్టం భారీగా ఉంటుందని పేర్కొంది. పట్టణ ప్రాంతాల్లో భూకంపం రావడంతో 10 వేల నుంచి లక్ష మంది వరకు మరణించే అవకాశం ఉందని తొలుత ప్రకటించింది. కానీ అంత భారీగా ప్రాణనష్టం ఉండకపోవచ్చని తర్వాత సవరించుకుంది.

# 27న భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం

ఈ ఆలయ పునరుద్ధరణ పనులకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 351 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే శ్రీరామ నవమి నాటికి నిర్దేశిరచిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి ముందస్తుగానే పనుల విభజన చేసుకొని సమతరంగా అన్ని పనులు చేపట్టాలని సూచించారు.

### పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ఇళ్లు

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ కల నెరవేర్చే క్రమంలో వారి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు అత్యంత సవిపంలోనే క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార/పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల ఉపాధి, పిల్లల చదువు, కుటుంబ జీవన వ్యవస్థ దెబ్బతినకుండా నియోజకవర్గాన్ని యనిట్ గా తీసుకొని వారు నివశిస్తున్న ప్రాంతాలలోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలోని తన కార్యలయంలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఆర్‌డీఓ, తహసీల్దార్ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణం, భద్రాచలం దేవస్థానం అభివృద్ధి అంశాలపై అధికారులతో మంత్రి సవిక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ ఏడాది క్యూర్ పరిధిలో లక్ష ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రయోగాత్మకంగా తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో ఇప్పటికే దాదాపు 20 వరకు స్థలాలను గుర్తించామని, మిగిలిన ప్రాంతాల గుర్తింపు పక్రియను వేగవంతం చేసి ఈ నెల 28వ తేదీ లోగా అన్ని లొకేషన్లను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి స్థలానికి సంబంధించిన ప్రణాళికలు, డిజైన్లు, నిర్మాణ నమూనాలను కూడా జూన్ 28లోగా సిద్ధం చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తు పక్రియ వివరాలతో కూడిన బ్రోచర్‌ను జూలై మొదటి వారంలో విడుదల చేస్తామని వెల్లడించారు. క్యూర్ పరిధిలో అత్యంత ముఖ్యమైన ప్రాంతాలల్లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో ఇండ్ల నిర్మాణాలను చేపడుతున్నామని ఈ స్థలాల్లో అన్ డివైడెడ్ షేర్ క్రింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని మహిళల రిజిస్ట్రేషన్ చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒకే మోడల్ లో ఆర్.డి.ఓ., తహశీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని వీలైనంత త్వరితగతిన పనులు ప్రారంభించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అలాగే, ఆర్.డి.ఓ. తహశీల్దార్ కార్యాలయాల భవనాల మరమ్మతులకు సంబంధించి హౌసింగ్ ఏ.ఈ. లు భవనాలను విజిట్ చేసి ప్రతిపధనలు పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి, డి.ఎస్. లోకేశ్ కుమార్, హౌసింగ్ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## గంట ఎక్కువ పని చేయండి!

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులు మృతి చెందితే ప్రతి కుటుంబానికి రూ.కోటి పైగా చెక్కులు అందాయని తెలిపారు. మధ్య తరగతి కుటుంబాలది ఇంట్లో కష్టాలను బయటకు చెప్పుకోలేమని మనస్తత్వమని, ఎవరేమనుకుంటే మనకెందుకులే అని బరితెగించి వీధుల్లో తిరగలేరని వ్యాఖ్యానించారు. తానూ అక్కడి నుంచే వచ్చానని, చెప్పుకోలేని బాధ, తీర్చలేని సమస్య ఉన్నప్పుడు కష్టాల్లో ఉన్న కుటుంబానికి విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. బతికున్నప్పుడు ఉన్న బంధుత్వాలు చితికి పోయినప్పుడు నిలబడవని అన్నారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే యజమాని కాబట్టి వాళ్ల కష్టసమయంలో ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తించి, 16 బ్యాంకులను ఒప్పించి ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. తన గురించి తాను ఒక సందర్భంలో గుంపు మేస్త్రీగా చెప్పుకున్నందుకు అవహేళన చేస్తున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తాను గుంపు మేస్త్రీనేనని, ఈ గుంపే తన బలమని, ఈ గుంపే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతుందని చెప్పారు. తాము దొరలమని, గడీలు ఉన్నాయని కొందరు చెప్పుకుంటారని, తనకు అలాంటి పోకడలు లేవని అన్నారు. ఎవరైనా తనను రేవంతన్నా అని పిలిస్తేనే తనకు ఇష్టమని ముఖ్యమంత్రి అన్నారు. సీఎం అయిన కొత్తలో ఉద్యోగులు తనను అన్నా అని పిలుస్తుంటే అధికారులు వచ్చి సార్ అని పిలవమని చెప్పే ప్రయత్నం చేశారని, మరోసారి అలా చేస్తే ముందు నీ ఉద్యోగం పోతుందని అధికారిని హెచ్చరించానని తెలిపారు. తన రాజకీయ జీవితంలోనూ జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ప్రజలు ప్రేమతో రేవంతన్న అని పిలిస్తేనే ఇష్టంగా ఉండేదన్నారు. అన్న అనేది శాశ్వతం అని, పదవులు వస్తాయి, పోతాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీల్లో 50 శాతం పాతవారే గెలిచారని, నిర్ణయాలు తీసుకునే 17 మందే మారారని చెప్పారు.

### పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం

తెలంగాణను పాలించిన గత పాలకులు పదేళ్లలో వందేళ్ల విధ్వంసం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఉద్యోగులకు మొదటి తేదీ జీతాలు ఇవ్వని పరిస్థితి ఉండేదని ప్రస్తావించారు. సకాలంలో వేతనాలు అందక రుణాలు తీసుకున్న ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 2024 జనవరి 1 నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు వేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకోగానే విడతలవారీగా ఉద్యోగులకు జీతాలిస్తే వారితో పని చేయించుకోలేనని స్పష్టం చేశానన్నారు. కేసీఆర్ ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచడం వల్ల మూడేళ్ల కిందటి పదవీ విరమణ ప్రయోజనాల మొత్తాల భారం నెలకు వెయ్యి కోట్లు అవుతున్నాయని తెలిపారు. ఉద్యోగుల విషయంలో తమ ఉద్దేశాల్లో తేడా లేదని, అమల్లో తేడా ఉంటే కూర్చొని పరిష్కరించుకుందామని సూచించారు. ఉద్యోగులు, తాము వేరు అన్న భావన తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. పీఆర్సీ కూడా త్వరలో అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఖచ్చితమైన ప్రయత్నం చేస్తామన్నారు. ప్రతీ ఉద్యోగి రోజుకు ఒక గంట అదనంగా పని చేసి పన్నులు కట్టని అక్రమార్కులను కట్టడి చేస్తే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని సూచించారు. పెంచిన ఆదాయాన్ని ఉద్యోగులు, ప్రజల కోసమే ఖర్చు చేస్తామన్నారు. కాంగ్రెస్ రెండోసారి అధికారానికి వస్తే అది కూడా ఉద్యోగులు బాగా పని చేయడం వల్లనే సాధ్యమవుతుందని చెప్పారు. తాను రాష్ట్రాభివృద్ధి కోసం ఢిల్లీకి వెళ్తుంటే వెళ్లొద్దని విపక్ష నేతలు రోడ్లు ఎక్కుతున్నారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రిజినల్ రింగ్ రోడ్డు రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. గత పదేళ్లలో ఈ పనులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక చేద్దామంటే కాళ్లలో కట్టెలు పెడుతూ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఫామ్ హౌస్‌లో ఉన్న వాళ్లకు మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణతో పని లేదని. అందుకే వాళ్లు అడ్డుకుంటున్నారని అన్నారు.

## పాస్‌పోర్ట్ రుసుముల పెంపు

న్యూఢిల్లీ, జూన్ 25: పాస్‌పోర్టుల జారీ ఫీజులను పెంచుతూ గురువారం కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 14 ఏళ్ల అనంతరం వీటిని పెంచుతున్నట్టు విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది. నూతన ఫీజులు జూలై ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. 18 ఏళ్లపైబడ్డవారికి జారీ చేసే 36 పేజీల స్టాండర్డ్ పాస్‌పోర్టుకు ఇకపై రూ.2,500 వసూలు చేస్తారు. ఇంతవరకు రూ.1,500 ఫీజుగా తీసుకుంటున్నారు. తత్కాల్ విధానంలో అయితే ఫీజు రూ.3,500 నుంచి రూ.5,000కు పెరిగింది. 60 పేజీల సాధారణ పాస్‌పోర్ట్ ఫీజు రూ.2,000 నుంచి రూ.3,500కు పెరిగింది. తత్కాల్ విధానంలో తీసుకోదలిస్తే ఇంతవరకు రూ.4,000 చెల్లిస్తుండగా, ఇకపై రూ.6,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్ పాడయినా, పోయినా కొత్తది తీసుకోవాలని అనుకుంటే.. 36 పేజీల పాస్‌పోర్ట్‌కు సాధారణ విధానంలో రూ.5,000, తత్కాల్ విధానంలో రూ.7,500 ఫీజు వసూలు చేస్తారు. అదే 60 పేజీల పాస్‌పోర్ట్‌కు సాధారణ విధానంలో రూ.6,000, తత్కాల్ విధానంలో రూ.8,500 చెల్లించాల్సి ఉంటుంది. 18 ఏళ్లలోపు వయసు ఉన్న మైనర్లకు.. 36 పేజీల పాస్‌పోర్ట్‌కు సాధారణ విధానంలో రూ.1,750, తత్కాల్ విధానంలో రూ.4,250; పాడైనవాటి స్థానంలో కొత్తవి తీసుకోవాలంటే సాధారణ విధానంలో రూ.4,250, తత్కాల్ విధానంలో రూ.6,750 చెల్లించాల్సి ఉంటుంది. ఎమర్జెన్సీ సర్టిఫికెట్లను భారతదేశం పరిధికి సంబంధించినంతవరకు ఉచితంగా ఇస్తారు. విదేశాలకయితే 15 డాలర్లు (సుమారు రూ.1,500) చెల్లించాల్సి ఉంది. సర్టిఫికెట్ ఆఫ్ ఐడెంటిటీని ఇండియాకు సంబంధించినంతవరకు రూ.1,000, విదేశాలకు 50 డాలర్లు (సుమారు రూ.5,000) చెల్లించాల్సి ఉంటుంది. పోలీసు క్లియరెన్స్ సర్టిఫికెట్ (పీసీసీ), సరెండర్ సర్టిఫికెట్, గ్లోబల్ ఎంట్రీ ప్రోగ్రాం, ఇతరత్రా పనులకు భారతదేశం వరకు రూ.750, విదేశాలకు 40 డాలర్లు (సుమారు రూ.4,000) వసూలు చేస్తారు.






## చింతకుంట్ల గ్రామంలో సార్ కార్యక్రమంలో పాల్గొన్న డా. దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ జూన్ 25 (వార్త వేదిక సూర్య ):-**

కొండమల్లెపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో నిర్వహించిన సార్ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, పిఎసిఎస్ ఛైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, ప్రజల అవగాహన మరియు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులతో పాటు స్థానిక నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మరియు చింతకుంట్ల మాజీ సర్పంచ్ శవ్వ వెంకటయ్య, పంది నగేష్, పంది సాయిలు, దాసరి ఆంజనేయులు, ఎడ్ల మాణిక్యం, గ్రామ కార్యదర్శిలు బీ యల్ ఓ సిబ్బంది సంతోష, మానెమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా సార్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని డా. దూదిపాల వేణుధర్ రెడ్డి పిలుపునిచ్చారు

## యువత తమ లక్ష్యాల పై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి ..

### డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి యస్ చెప్పండి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ బ్యూరో, జూన్ 24 (వార్తా వేదిక సూర్య )**




అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, నషా ముక్త్ అభియాన్ లో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,మాదక ద్రవ్యాలు వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సమాజ శాంతి భద్రతలకు,యువత భవిష్యత్తుకూ తీవ్రమైన ముప్పు అని పేర్కొన్నారు. నేటి సమాజంలో ముఖ్యంగా విద్యార్థులు,యువతను లక్ష్యంగా చేసుకుని మాదక ద్రవ్యాల వినియోగాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తత చాలా అవసరం అని చెప్పారు. మాదక ద్రవ్యాల బారిన పడిన యువత విద్య, వృత్తి, కుటుంబ బంధాలు, ఆరోగ్యం అన్నింటినీ కోల్పోయే ప్రమాదం ఉందని ఎస్పీ గారు హెచ్చరించారు. "డ్రగ్స్ అలవాటు కాదు -- అది జీవితాన్ని నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనం" అని పేర్కొంటూ, యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకంగా విద్యార్థుల్లో అవగాహన పెంపు అత్యవసరం అని పేర్కొన్న ఆయన,మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక దుష్ప్రభావాలు,డ్రగ్స్‌కు అలవాటు పడితే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలు,కుటుంబ సభ్యులు, స్నేహితులు గమనించాల్సిన ముందస్తు హెచ్చరిక సంకేతాలు, వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. "మత్తు పదార్థాలకు బానిసైతే భవిష్యత్తు చీకటిమయం అవుతుంది. డ్రగ్స్‌కు దూరం -- కుటుంబానికి ఆనందం, సమాజానికి భద్రత" అని ఎస్పీ పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరాటంలో ముందుండాలని, తమ స్నేహితులను కూడా ఈ దుష్ప్రవర్తన నుంచి దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు.అలాగే విద్యార్థులు, యువత ఎవరైనా మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగానికి ప్రోత్సహించడం, అనుమానాస్పద వ్యక్తులు విద్యాసంస్థల పరిసరాల్లో తిరగడం వంటి విషయాలు గమనించిన వెంటనే 8712670266 గాని పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాజంలో డ్రగ్ ఫ్రీ వాతావరణం ఏర్పడాలంటే సమాచారం ఇవ్వడంలో ముందుకు రావాలి అని అన్నారు.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు "డ్రగ్స్‌కు నో -- ఆరోగ్యకరమైన జీవితానికి యస్", "మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి మనందరం భాగస్వాములు కావాలి" అనే సందేశాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తమ స్నేహితులు, కుటుంబ సభ్యుల్లోనూ అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ అంజి రెడ్డి,ఎస్బి సీఐ ఆది రెడ్డి, నార్కట్ పల్లి సీఐ సురేష్, ఎస్.ఐ విష్ణు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో రైతుల నిరసన.. డిటికి వినతిపత్రం

**నాంపల్లి జూన్ 25(వార్త వేదిక సూర్య)**



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై వినతి పత్రం నాంపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు డిటి గారికి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా యాపు రావడం వల్ల నిరక్షరాస్యులు ఇబ్బంది పడే అవకాశం ఉంది కాబట్టి యూరియా ఆఫ్ ను వెంటనే రద్దు చేయాలని నకిలీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన విత్తనాలు రైతులకు మండల కేంద్రాల్లో అందుబాటులోఉంచాలి పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలి రైతు భరోసా నేరుగా రైతులఖాతాలో జమ చేయాలి రైతులకు పంట రుణాలు ఇవ్వాలి ఈ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి రైతులకు పాస్బుక్ ఉన్న ప్రతి రైతుకు నాబార్డ్ సేల్స్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా పంట రుణాలు ఇవ్వాలి రుణమాఫీ పెండింగ్లో ఉన్న రైతులకు రుణమాఫీ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలి అట్లాగే పెంచిన ఎరువుల ధరను తగ్గించాలని ఈ ఖరీఫ్ సీజన్ రైతు భరోసా ఇవ్వాలి రుణాలు ఇవ్వని వెడల రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు కొమ్ము లక్ష్మయ్య, రైతు సంఘం నాయకులు పెరుమాండ్ల రాజేశ్వర్, కప్పెర లక్ష్మయ్య, ఎల్లమ్మ సైదులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# నెక్నంపూర్‌లో అధికారుల పర్యటన

**సమస్యల వెల్లువతో ముట్టడించిన కాలనీవాసులు!**

**అవసరం లేని పనులతో ప్రజాధనం వృథా.. అధికారుల తీరుపై స్థానికుల తీవ్ర ఆగ్రహం!**

**బుళకాపుర నాలా కబ్జా.. వర్షాకాలంలో ముంపు ముప్పు తప్పదా?**

**ట్రాఫిక్ నరకానికి కారణమైన వైన్ షాపులను తక్షణమే తరలించాలని డిమాండ్**

**కమిషనర్ శ్రీజన గుమ్మళ్ల, జోనల్ కమిషనర్ నారాయణ అమిత్‌కు ఫిర్యాదులు**

**రాజేంద్రనగర్, జూన్ 25 ( వార్త వేదిక సూర్య ) :**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రోజుకొక వార్డు" కార్యక్రమంలో భాగంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 128వ నెక్నంపూర్ డివిజన్‌లో ఉన్న రాణి రుద్రమదేవి పార్కును కమిషనర్ సృజన గుమ్మళ్ల, జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రోడ్ల దుస్థితి, వీధి దీపాల కొరత, రోడ్ల ఆక్రమణలు తొలగింపులో నిర్లక్ష్యం వంటి అంశాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యలను గుర్తించినప్పటికీ వాటి పరిష్కారాన్ని గాలికొదిలేశారని అధికారుల తీరుపై మండిపడ్డారు. డివిజన్‌లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోందని, ప్రజల భద్రత దృష్ట్యా వైన్ షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజల అవసరాల కోసం అంబేద్కర్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, పుప్పాలగూడ శ్మశానవాటికకు పూర్వపు మార్గాన్ని పునరుద్ధరించాలని కోరారు.బుళకాపూర్ నాలా స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలకపూర్ హైటెన్షన్ వైర్ రోడ్డుతో పాటు వినాయక్ నగర్ ప్రాంతంలో దెబ్బతిన్న రహదారులను తక్షణమే మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇదిలా ఉండగా, అవసరం లేని ప్రాంతాల్లో పదేపదే రోడ్ల తవ్వకాలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజలి గార్డెన్ రహదారిని మళ్లీ తవ్వడం, డ్రైనేజీ పైపుల పనుల పేరుతో ఇప్పటికే దెబ్బతిన్న రోడ్డును మరింత అధ్వాన్నంగా మార్చడం వెనుక పలు అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. అలాగే అలకపూర్ రోడ్ నెం.30లో వర్షపు నీటి పారుదల పనుల పేరుతో జరుగుతున్న తవ్వకాలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని, అవసరం లేని పనులతో ప్రజాధనం వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు లేవనెత్తిన అన్ని సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అయితే హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించాలని స్థానికులు స్పష్టం చేశారు.

## బస్సు యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ జూన్ 25 (వార్త వేదిక సూర్య ):**

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో గిరిజనులు, ఎరుకలు, యానాది తెగలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఎస్టీ రిజర్వేషన్ల స్వర్ణోత్సవ బస్సు యాత్ర కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారితో పాటు రాష్ట్రంలోని గిరిజన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఎస్టీ రిజర్వేషన్లు కీలక మలుపుగా నిలిచాయని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేసిన కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్రను గుర్తు చేశారు. గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారుగిరిజన సమాజం సాధించిన విజయాలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించే దిశగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారుఈ కార్యక్రమంలో గిరిజన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గిరిజన యువత పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది

## కూలి రేట్ల పెంపు కోసం జులై 1 నుండి 7 వరకు పనిబంద్

### కరపత్రం ఆవిష్కరణ

**నల్లగొండ బ్యూరో, జూన్ 24 (వార్తా వేదిక సూర్య )**

నల్గొండ పట్టణంలో పనిచేస్తున్న తాపీ మెస్త్రీల, స్క్వేయర్ ఫీటు రేటు, కార్మికుల కూలీ రేట్ల పెంపుదల కోసం తాపీ కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో జూలై 1 నుండి 07 వరకు పని బంద్ చేసి నూతన రేట్లు నిర్ణయించుకోవడం జరుగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య తెలిపారు. గురువారం తాపీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పని బంద్ కరపత్రాన్ని రామగిరి భవన నిర్మాణ కార్మిక అడ్డా మీద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగంలో ముడి సరుకులు సిమెంటు, ఐరన్, ఇసుక కంకర రేట్లు పెరగడంతో నిర్మాణాలు తగ్గిపోయి పని దొరకని పరిస్థితి ఏర్పడిందని దీనికి తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వలన పెట్రోల్, డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇప్పుడు ఇస్తున్న కూలి ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. ప్రమాద మరణాలకు 10 లక్షలు పెంచినప్పటికీ అది ఇన్సూరెన్స్ కంపెనీలకు అనుసంధానం చేయడం ద్వారా భవన నిర్మాణ కార్మికులు తీవ్ర నష్టం జరుగుతున్నదని అన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 9,000 పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల పిల్లల చదువుల కోసం స్కాలర్షిప్ ఇవ్వాలని అనేక ఆందోళన చేస్తున్న ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నవి. కేంద్రం తెచ్చిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల పై రాష్ట్ర ప్రభుత్వం నికరంగా పోరాడుతామని ప్రకటనలు చేయడం తప్ప. కార్మిక వ్యతిరేక లేబర్



కోడ్లను తెలంగాణలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మారిన చట్టాలకు అనుగుణంగా రూల్స్ రూపొందించడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా తాపీ మేస్త్రీలకు స్క్వేయర్ ఫీటు రేటు, కార్మికుల కూలి రేట్లు పెంచుకోవలసి ఉన్నది. ఈ నేపథ్యంలో తాపి కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా తాపీ కార్మికులందరూ సంఘటితమై జులై 01 నుండి 07 వరకు పని బందు పాటించి సమావేశాలు నిర్వహించుకొని బిల్డర్లు, ఇంజనీర్లు, అభ్యుదయవాదులు, అభిమానుల సలహాలు తీసుకొని నూతన రేట్లు నిర్ణయించుకోవలసి ఉన్నదని అందుకోసం తాపీ కార్మికులందరూ పని బందులో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో తాపీ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సోలిపురం శంబిరెడ్డి సాగర్ల మల్లయ్య, పోతేపాక సహదేవులు, గుండె రవి, తాలూకా వెంకన్న, షేక్ గౌస్ , రేవెల్లి యాదయ్య, జేరిపోతుల యాదయ్య, కొండేటి అంజయ్య, గుల్లి నరేందర్, సుంకరబోయిన రవి, చింతపల్లి శ్రీను, కట్ట గోవర్ధన్, పోతేపాక వెంకన్న, బైరపుల శంకర్, రామచంద్రు,పెరిక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కనగల్లు ఆసుపత్రికి జనరేటర్ ఏర్పాటు చేయాలి




### ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

### పాలడుగు ప్రభావతి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు

**నల్లగొండ బ్యూరో, జూన్ 24 (వార్తా వేదిక సూర్య )**

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కనగల్లు మండల కమిటీ ఆధ్వర్యంలో కనగల్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి కుటుంబ సభ్యులు, వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణతో సిపిఎం నాయకులు మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సర్వేలో కనగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేవలం 6 పడకల ఆసుపత్రిగా పనిచేస్తోందని, మండలంలో మొత్తం 9 సబ్ సెంటర్లు ఉన్నప్పటికీ వాటిలో కేవలం 3 మంది రెగ్యులర్ ఏఎన్ఎంలు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, మిగిలిన 6 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడైంది. అలాగే ఆసుపత్రిలో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని గుర్తించారు. కనగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఆసుపత్రికి 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు విద్యుత్ కోతల సమయంలో ఉపయోగించేందుకు జనరేటర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సబ్ సెంటర్లలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని, ఆశా వర్కర్లు లేని గ్రామాలకు వెంటనే ఆశా వర్కర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు నెలకు రూ.26,000 కనీస వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కనగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని, ఆ పోరాటాల్లో మండల ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాబ్దుల్లాపురం మాజీ సర్పంచ్ కందుల జంగయ్య, గడ్డంవారియడవెల్లి సిపిఎం శాఖ కార్యదర్శి పర్సనబోయిన శంకర్, కనగల్లు సిపిఎం శాఖ కార్యదర్శి సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి ఐసీడీఎస్ పరిధిలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీ.. జూలై 10 వరకు దరఖాస్తుల గడువు

**నాంపల్లి జూన్ 25(వార్త వేదిక సూర్య)**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ఐసీడీఎస్ చింతపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న 22 అంగన్‌వాడీ టీచర్, 15 హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో నాంపల్లి-1 కేంద్రంలోని టీచర్ పోస్టును దీజ-దీ కేటగిరీకి కేటాయించారు. అర్హత: ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన, 18 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు గల స్థానిక వివాహిత మహిళలు మాత్రమే అర్హులు. ముఖ్య తేదీలు: ఆన్‌లైన్ దరఖాస్తులు జూన్ 27 నుండి ప్రారంభమవగా, చివరి తేదీ జూలై 10, 2026 (సాయంత్రం 5 గంటల వరకు). వెబ్‌సైట్: అర్హులైన అభ్యర్థులు కింది అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు: ?? https://mis.tgwdcw.nic.in

(గమనిక: ఎలాంటి రాతపూర్వక లేదా నేరుగా ఆఫీసుల్లో ఇచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు.)



## బొడ్రాయి పండుగలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ వడ్త్య రమేష్

**దేవరకొండ జూన్ 25 (వార్త వేదిక సూర్య):-**

చందంపేట మండలం తేల్ దేవర్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి నాబీ శిల పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం వారిని శాలువాతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నున్సవత్ రాములు, బి.ఆర్.ఎస్ ఉప సర్పంచ్ విజయ శాంతి - గణేష్ ,గ్రామ పెద్దలు కేతవత్ లక్ష్మ నాయక్,ఏ డి నున్సవత్ చందు నాయక్, కేతవత్ సర్దార్ నాయక్, గుడి సెక్రెటరీ మేకల అంజయ్య, ఇస్లావత్ టిక్కు నాయక్, ఉప సర్పంచ్ మోతి, సేవలు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాములు గౌడ్ అంజి నరసింహ మల్లేష్ నాయక్ మహేశ్ పాల్గొన్నారు

## గుర్తింపు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని..ఏడి కి డీవైఎఫ్ఐ వినతి

**నల్లగొండ బ్యూరో, జూన్ 24 (వార్తా వేదిక సూర్య )**



నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) రామాచారి కి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. జిల్లాలో గుర్తింపు లేకుండా కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు నిర్వహణ కొనసాగిస్తూ తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రైమరీ వరకే అనుమతి తీసుకొని హైస్కూల్ వరకు నిర్వహిస్తున్నాయి. ఒక బ్రాంచ్ అనుమతి తీసుకుని అనేక బ్రాంచ్లు ఏర్పాటు చేస్తున్నాయి. అధిక ఫీజులు తీసుకొని విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫీజులతో దోపిడి చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.అలాగే అధికారులు ప్రతి పాఠశాల గుర్తింపు వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న గుర్తింపు లేని విద్యాసంస్థలను మూసివేయాలని కోరారు. విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి విద్యార్థుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నల్గొండ మండల కార్యదర్శి కండె యాదగిరి, నాయకులు బూర్గు గోపికృష్ణ, గద్దపాటి రఘువరన్, మాదాసు శ్రవణ్ ,గుణాలపూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### పలు షాపులల్లో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

**గట్టుప్పల.జూన్25.వార్త వేదిక సూర్య:**



షాపులల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సంజీవ రెడ్డి అన్నారు. ఎస్పీ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గురువారం మండల వ్యాప్తంగా మత్తు పదార్థాల విక్రయాలు,వినియోగాన్ని అరికట్టేందుకు ఎస్ఐ సంజీవరెడ్డి పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి పలు షాపులల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని మెడికల్ షాపులు,కిరాణా దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు.షాపుల్లో గంజాయి,మత్తు పదార్థాలు, అనుమతి లేని మందులు విక్రయిస్తున్నారా అనే అంశాలపై తనిఖీలు నిర్వహించారు. దుకాణదారులు మత్తు పదార్థాల విక్రయం చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
జూన్ 26, జూన్ 2026
సంపుటి : 2 సంచిక : 36
Follow:

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### ప్రభుత్వ బడుల మూసివేత ఆలోచనలు విరమించుకోవాలి
### టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ

నల్లగొండ బ్యూరో, జూన్ 24 (వార్తా వేదిక సూర్య )

ఎస్టిఎఫ్ఐ (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) పిలుపులో భాగంగా టి.ఎస్.యు.టి.ఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనను ఉద్దేశించి టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. అశాస్త్రీయమైన ఎన్.ఇ.పి 2020 ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేతను ఆపివేయలని, అవసరం ఉన్న చోట నూతన పాఠశాలలను తెరవాలని, విద్యాహక్కు చట్టానికి సవరణ చేసి సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ను ఇవ్వాలని, టెట్ పరీక్ష లో సర్వీస్ ఉపాధ్యాయులకు వెయిటేజ్ ఇస్తూ ఆఫ్లైన్లో నిర్వహించాలని, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టులో పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సీపీఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్దరిచాలని, పిఆర్సీకి




రిపోర్ట్ తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డీఏ లను విడుదల చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, 2003 డి.ఎస్.సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని అన్నారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులను జూన్ చివరి నాటికి అందజేయాలని.

జిల్లా వ్యాప్తంగా చేపట్టే సర్దుబాటు ప్రక్రియ విద్యార్థుల అవసరం మేరకే ఉండాలని కోరారు. తదనంతరం నిరసన కార్యక్రమాలు పాల్గొన్న వారు డి.ఆర్.ఓ దశరథ కి మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసా చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, నల్ల నరసింహ, పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి, ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, జి. అరుణ, కోశాధికారి వద్య రాజు, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, నలపరాజు వెంకన్న, యాదగిరి, చిన వెంకన్న, కొమర్రాజు సైదులు, గంటల వెంకట్, భాను ప్రకాష్, నరసింహమూర్తి, వరలక్ష్మి, సురేందర్ రెడ్డి మండలాల బాధ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రాథమిక పాఠశాలకు టీవి బహుకరణ

గట్టుప్పల.జూన్ 25.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండలం లోని తెరటపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల లో చదువుకున్న విద్యార్థిని పోలోజు పర్ణిక ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మృతి చెందారు తన కూతురు జ్ఞాపకార్థం పోలోజు శంకరాచారి సంధ్య దంపతులు తన కూతురితో పాటు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు చదువులకై చిన్న చిన్న షార్ట్ ఫిలింలు చూపెట్టడానికి ఒక టీవీని తన కూతురు అయిన పోలోజు పర్ణిక జ్ఞాపకార్థ గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులైన అశోకు అందజేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పోలోజు పర్ణిక జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య సింగిల్ విండో డైరెక్టర్ ఆచ్చిన శ్రీనివాసులు, మాజీ వార్డు సభ్యులు వరకాల రాధాకృష్ణ ,పోలోజు సుభాస్, రవీంద్ర చారి, నాగమణి, ఉపాధ్యాయులు నరసింహ, రాణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## కోరుట్ల మైసమ్మ తల్లిని దర్శించుకున్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ జూన్ 25( వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ పరిసర ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం శ్రీ కోరుట్ల మైసమ్మ తల్లిని దర్శించుకోని ప్రత్యేక పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో చిత్రియాల సర్పంచ్ చిరంజీవి,గాగిళ్ళ పురం సర్పంచ్ నాగార్జున, పోలేపల్లి సర్పంచ్ నోముల శ్రీనయ్య, మాజీ జడ్పీటీసీ

## మోహరం ఉత్సవాల్లో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ జూన్ 25 (వార్త వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెళ్ళి గ్రామంలో ముస్లి సోదరుల పిలుపు మేరకు మోహరం ఉత్సవాల్లో పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఆ హల్ల ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో మోహినుద్దిన్,హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ జూన్ 25 (వార్తా వేదిక సూర్య ):-



నేరేడుగుమ్మ మండల పరిధిలోని జొడుబాయి తండా కు చెందిన కొర్ర గోప్య నాయక్ గారి కూతురు దేవి శ్రీ --యాదగిరి ల వివాహం ధనలక్ష్మి పంక్షన్ హాల్ లో జరుగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో చిత్రియాల సర్పంచ్ చిరంజీవి, పోలేపల్లి సర్పంచ్ నోముల శ్రీనయ్య,గాగిళ్ళ పురం సర్పంచ్ నాగార్జున, మాజీ జడ్పీటీసీ కేతావత్ బాలునాయక్, మాజీ జడ్పీటీసీ మోహనకృష్ణ నాయక్,మున్న నాయక్,మాజి సర్పంచ్ నాగిళ్ళ మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



### -త్యాగానికి ప్రతీక మొహర్రం
### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూన్ 25 (వార్త వేదిక సూర్య ):-

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం మొహర్రం సందర్భంగా కొండమల్లెపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాల మతలకు అతీతంగా జరుపుకునే పండుగ మొహర్రం అని ఆయన అన్నారు.ధర్మం, సత్యం, త్యాగానికి ప్రతీకగా మొహర్రం నిలుస్తుందని తెలిపారు.ఈ పవిత్ర మొహర్రం సందర్భంగా ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని అని ఆయన కోరారు.త్యాగాలను స్మరించుకుంటూ ముస్లిం సహోదరులు మొహర్రంను జరుపుకుంటారని అన్నారు.

?పీరీల పండుగ పేరుతో తెలంగాణ ప్రజలు సహోదర భావంతో, కులమతాలకు అతీతంగా పాల్గొంటారని అన్నారు.?ఉత్సాహం, విషాదం కలగలిపి దూలలాడుతూ, నిప్పుల గుండం మీద నడుస్తూ, మత సామరస్యాన్ని చాటుతూ పల్లె నుండి పట్నం దాకా సాగే పీరీల



వేడుక, గంగా జమున సంస్కృతికి అద్దం పడుతుందని అన్నారు.

?రాష్ట్రంలో లౌకికవాదానికి గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.అనంతరం మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారిని గ్రామస్తులు సన్మానించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ రమావత్ ముందస్తు హౌజ్ అరెస్టు



నల్లగొండ బ్యూరో, జూన్ 24 (వార్తా వేదిక సూర్య )

కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం ఆధ్వర్యంలో లంబాడీలకు రిజర్వేషన్లు వచ్చి 50 సంవత్సరాల సంబరాల పేరు మీద స్వర్ణోత్సవాలు నిర్వహిస్తూ బస్సు యాత్ర పేరుతో గిరిజన తండాలలోకి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల దగ్గరికి ఎలా వస్తారు అని ప్రశ్నించినందుకు గురువారం పెద్దవూర పోలీసులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ రమావత్ తో పాటు రత్లవత్ భాస్కర్ నాయక్ సర్పచ్, కత్రవత్ వీరేందర్ నాయక్, మూడవాత్ హనుమత్ నాయక్ లను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. సక్రు నాయక్ మాట్లాడుతూ..

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు ఎన్ని అరెస్టులు ఎక్కువ చేస్తే అంత ఎక్కువ ఉద్యమం ఎగిసిపడు తుందని తెలియజేశారు. ప్రజలు మిమ్ములను ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తండాలకు వస్తే తిరుగుబాటు తప్పదని కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం నాయకులను హెచ్చరించారు. ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల్లోకి రావాలని తెలియజేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో తగిన గుణ పాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



## బోడ్రాయి పండుగ మహోత్సవం లో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ జూన్ 25 (వార్తా వేదిక సూర్య )

చందంపేట మండల పరిధిలోని తెల్దేవర్పల్లి గ్రామానికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ బొంగరాల విజయ శాంతి గణేష్ గారి ఆహ్వానం మేరకు బోడ్రాయి పండుగ మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వాతి చందు నాయక్, మాజి జడ్పీటీసీ మోహన్ కృష్ణ నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్,చిత్రియాల సర్పంచ్ చిరంజీవి, పోలేపల్లి సర్పంచ్ నోముల శ్రీనయ్య,గాగిళ్ళ పురం సర్పంచ్ నాగార్జున, పోలేపల్లి ఉప సర్పంచ్ రమేష్,మైనం అంజి,మద్దిమడుగు అంజి,మైనం శివ,తదితరులు పాల్గొన్నారు



## 10 మంది ఏఆర్ కానిస్టేబుళ్ల హెడ్ కానిస్టేబుళ్లు

### పదోన్నతి పొందిన సిబ్బందికి పట్టీలు అందజేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ జూన్ 24 వార్త వేదిక సూర్య

జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న 10 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పదోన్నతి పొందిన సిబ్బందికి హెడ్ కానిస్టేబుల్ పట్టీలు అందజేసి అభినందించారు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతి అనేది కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా బాధ్యతలు కూడా మరింత పెరిగినట్లేనని అన్నారు. ఇప్పటి వరకు చూపిన క్రమశిక్షణ, అంకితభావం, సేవా తత్పరతను ఇదే విధంగా కొనసాగిస్తూ కొత్త హోదాలో మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీసు శాఖలో ప్రతి ఒక్కరి కృషి ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతో ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ బాధ్యతాయుతంగా నిజాయితీతో, సేవా భావంతో పని చేయాలని పదోన్నతి పొందిన సిబ్బందికి సూచించారు. శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా తమ పనితీరుతో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు , ఆర్.ఐ సంతోష్ పాల్గొన్నారు.

## నార్కెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్త పరీక్ష కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్గొండ టౌన్ జూన్ 24 వార్త వేదిక సూర్య

నార్కెట్‌పల్లి, ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా సంఘ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ప్రారంభించారు.

**ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు: ఎమ్మెల్యే**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం వయస్సుతో సంబంధం లేకుండా అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళా సంఘ సభ్యులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

**ప్రజా సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం**

ప్రజలకు ఎంత ఎక్కువ సేవ చేయగలిగితే అంత చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి విద్య మరియు వైద్య రంగాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు


రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని, ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు

ఎలాంటి ఖర్చులు లేకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందున ప్రజలు

ముందుకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమాం

దేవరకొండ జూన్ 25 ( వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన నాగార్జున -లీలావతి ల వివాహ వేడుకలలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ కుమార్, సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డి, కొమ్ము రామస్వామి, పల్లా శ్రీనివాస్ రెడ్డి,మిథున్, తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల హక్కులను కాపాడాలి..

**- బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్**





**భువనగిరి/వార్త వేదిక సూర్య :-** అర్హులైన వారి ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లా కేంద్రంలోని భువనగిరి 94 శాసనసభ, భువనగిరి పట్టణ 23వ వార్డు పరిధిలోని 76వ పోలింగ్ బూత్‌లో గురువారం ప్రారంభమైన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మెన్, బీ ఎల్ ఏ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేయాలని, డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను గుర్తించి తొలగించాలని బూత్ స్థాయి అధికారి బీ ఎ ఓ ను కోరారు.వలస వెళ్లిన ఓటర్లను ఒకటికి రెండుసార్లు సంప్రదించి, అర్హులైన వారి ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల సంఘం 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ఓటర్లను గుర్తించే విధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ వల్ల ప్రజలు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశ ప్రజలకు కల్పించిన ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. కేవలం డబుల్ ఓట్లు, మరణించిన వారి పేర్లను తొలగించేందుకు ఇంత పెద్ద ఎత్తున సవరణ ప్రక్రియ చేపట్టడం అవసరమా అనే ప్రశ్నను లేవనెత్తారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నెల రోజుల పాటు బీఎల్‌ఓలతో కలిసి ఇంటింటికీ తిరిగి ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియలో ప్రజలకు సహకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఎల్ వో అనిల్ నాయక్, అంగన్వాడి ఇంచార్జ్ టీచర్ మేడి భారతి, నాయకులు బండారు రవివర్ధన్ రిటైర్డ్ ఎంఈఓ, వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపి బాబు, ఆర్ పి మంజుల పాల్గొన్నారు.




## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ దరఖాస్తుల పంపిణీ



**వలిగొండ: జూన్ 25(వార్తావేదిక సూర్య) :** వలిగొండ మండల కేంద్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం గురువారం స్థానిక తహసిల్దార్ జి.దశరథ ప్రారంభించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల పరిధిలో ఓటరు జాబితా పటిష్టతకై అధికారులు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జి.దశరథ మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఇంటికి క్షేత్రస్థాయి సిబ్బంది స్వయంగా వెళ్లి ఓటరు నమోదు, వివరాల మార్పులు, చేర్పులు, తప్పుల సవరణలు మరియు తొలగింపులకు సంబంధించిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ దరఖాస్తు ఫారాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఓటర్ల నుంచి పూర్తి వివరాలను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలి: వయస్సు నిండిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేయించుకోవాలని, తద్వారా తమ అమూల్యమైన ప్రజాస్వామ్య హక్కును కాపాడుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా అత్యంత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ప్రతి కుటుంబం క్షేత్రస్థాయికి వచ్చే అధికారులు, బి ఎల్ ఓ లకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అవసరమైన ధృవీకరణ పత్రాలను, వివరాలను సకాలంలో సిబ్బందికి అందించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

## మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన



**వలిగొండ: జూన్ 25 ( వార్తావేదిక సూర్య ) :** వలిగొండ మండల కేంద్రంలో పవిత్రాత్మ స్కూల్ విద్యార్థులు యాంటీ డ్రగ్స్ డే ను నిర్వహించారు. మాదక ద్రవ్య వ్యతిరేక సందేశాలతో కూడిన ప్ల కార్డులతో ర్యాలీ నిర్వహించి, స్కిట్ ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వలిగొండ ఎస్సై వి యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ యువత మేలుకో, డ్రగ్స్ మానుకో, డ్రగ్స్ మాను కో జీవితం మలుచు కో, డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు వంటి విషయాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో సందడి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి

**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :-** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి గురువారం జిల్లాలో పలువురు కాంగ్రెస్ నాయకుల ఇళ్లలో జరిగిన శుభకార్యాలకు హాజరయ్యారు. భువనగిరి మరియు మోటకొండూరు మండలాల్లో జరిగిన వివాహ, ఉయ్యాల వేడుకల్లో ఆయన పాల్గొని వధూవరులను, చిన్నారిని ఆశీర్వదించారు.భువనగిరిలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జి ఏం అర్ హాల్‌లో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామానికి చెందిన ఫైళ్ల విఠల్ రెడ్డి మనవడి ఉయ్యాల వేడుకకు సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, విఠల్ రెడ్డి గారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు .ముత్తిరెడ్డిగూడెంలో మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెంలోని ఏ కె అర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన తెర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇరుకుల సునీత కుమార్తె వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి అభినందనలు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో యేల్లంల సంజీవరెడ్డి తో పాటు తెర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్టు పద్మరెడ్డి, పంజల రాజు, నల్ల యాదగిరి మరియు ఇతర కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ధర్మేందర్ రెడ్డి



**మోత్కూరు, జూన్ 25 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చుక్క వెంకన్న కుమార్తె శిరీషబిరాకేష్ వివాహం స్థానిక ఎల్ ఎన్ గార్డెన్ లో జరిగింది. నీ నూతన వధూవరులను బారాస రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బారాస మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్,, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోంమల్లు అంజయ్య తదితరులు ఉన్నారు.

## సందీప్ చిత్రపటానికి ఘన నివాళులు




**మోత్కూరు, జూన్ 25 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన మాది ఎంపిటిసి ఏలుగు పార్వతమ్మ యాదయ్య కుమారుడు సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఆ కాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతి పట్ల టీపీసీసీ రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగంధర్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం సందీప్ దశదిన కర్మ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# దళితుల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అదనంగా 5లక్షల రూపాయలు కేటాయించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిర్పంగి స్వామి**



**వలిగొండ: జూన్ 25 (వార్తా వేదిక సూర్య ) :** దళితవాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత లబ్ధిదారులకు అదనంగా 5 లక్షల రూపాయలు కేటాయించాలని వలిగొండ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం రోజున వలిగొండ మండల కేంద్రంతో పాటు, దాసిరెడ్డిగూడెం లో దళిత వాడల సర్వే – సమస్యలపై పోరుబాట పేరుతో జూన్ 25 నుండి జులై 25 వరకు రాష్ట్ర కమిటీ చేపట్టిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటిన నేటికీ దళితవాడల పరిస్థితి యదావిధంగా కొనసాగుతుందని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన దళితుల జీవితాల్లో ఏమాత్రం మార్పులు రావడంలేదన్నారు. దళిత వాడల అభివృద్ధి ఇంకా దూరంలోనే ఉన్నాయని వెంటనే ప్రభుత్వం దళితవాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో దళితులకు ప్రత్యేక కోటా కింద ప్రస్తుతం ఇస్తున్న 5 లక్షలకుతోడు మరో 5 లక్షల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితులకు వృద్ధాప్య పెన్షన్ 55 సంవత్సరాలకే ఇవ్వాలని, అన్ని దళితవార్డుల్లో ప్రభుత్వం వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వలిగొండ మండల కేంద్రంలో పోలేపాక లక్ష్మయ్య, ఇంటి పక్కన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మోరి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని, దాసిరెడ్డిగూడెం గ్రామం లో కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కొండూరు సత్తయ్య, మండల నాయకులు కొమ్ము స్వామి, కందుల బాలయ్య, అండాలు, దళిత కాలనీ ప్రజలు పోలే పాక లక్ష్మయ్య, ఎల్లంకి పాండు, బండారి కృష్ణ,రాపోలు కిష్టయ్య, నరసింహ,ప్రకాష్, నరేష్,యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం ప్రతి అర్హుడూ ఓటు నమోదు చేసుకోవాలి

**- కౌన్సిలర్ మెంట రమణ నగేష్**



**మోత్కూరు, జూన్ 25 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపాలిటీలోని 12వ వార్డులో 4,5వ బూత్ పరిధిలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను గురువారం బూత్ లెవెల్ అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ ముఖ్య అతిథిగా పాల్గొని మెంట రమణబి నాగేష్ ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఏలాంటి పొరపాట్లు లేకుండా తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరు లేని వారు, వివరాలల్లో మార్పులు, సవరణలు అవసరమైన ప్రతి వ్యక్తి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా 18 సంవత్సరాలు నిండిన నూతన యువతీ యువకులు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, స్థానికులు నాయకులు మహమ్మద్ షాకీరుద్దీన్, మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, బందెల రవి, పోచం సోమయ్య, సంబంధిత బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), నాగరాజు,సతీష్, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

## నీర్నేముల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలి

**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జూన్ 25 :** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి సిపిఎం మండల కమిటి సభ్యులు నాగటి ఉపేందర్ మాట్లాడుతూ

పాఠశాలలో 7 తరగతులు, 60 మంది విద్యార్థులు ఉండగా కేవలం 6గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని ఆగస్టు నెలలో మరో ఉపాధ్యాయురాలు పదవీ విరమణ (రిటైర్మెంట్) చేయనున్నారని దాంతో ఉపాధ్యాయుల సంఖ్య 5కి తగ్గుతుందని

ఏడు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటే బోధన కుంటుపడుతుంది కాబట్టి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తక్షణమే అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు

ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి విద్యార్థి ఒక్కంటికి కేవలం ₹6.18 పైసలు మాత్రమే ఇస్తోందని



ఇంత తక్కువ ధరతో విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించడం సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

స్కూల్లోని 6 గదుల్లో మొత్తం 12 ఫ్యాన్లు ఉండగా, వాటిలో 8 మాత్రమే పని చేస్తున్నాయి, 4 ఫ్యాన్లు పాడైపోయ వాయి. వాటి స్థానంలో కొత్త ఫ్యాన్లు అమర్చాలని కోరారు. పాఠశాలలోని మంచినీటి ట్యాంకును శుభ్రం చేయడానికి నెలల తరబడి వేచి చూడాల్సి వస్తోందని 31 మంది విద్యార్థినులు ఉండగా కేవలం ఒకే ఒక్క బాత్రూమ్ ఉండటం,ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లు కూడా శిథిలావస్థకు చేరాయి. కాబట్టి బాలికల కోసం అదనంగా నూతన మరుగుదొడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు .హాజరైన ప్రముఖులు: ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నాగటి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఏశబోయిన రామచంద్రం, మాజీ వార్డు సభ్యులు నేమనంది లింగయ్య, బోయిని వేణు, నాగటి నరేష్, ఆవుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం జూన్ 26, 2026
సంపుటి : 2, సంచిక : 37
Follow:




## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే సామేల్ ఆహ్వానం



**మోత్కూరు, జూన్ 25 (వార్త వేదిక సూర్య):** స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 30 నుంచి జూలై 3 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో ఆ దేవస్థాన కమిటీ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో ఆ దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ముప్ప వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏలే ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి గుండా మల్లేశం, కోశాధికారి అమనగంటి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

**- జిల్లా డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్**



**రామన్నపేట ( వార్త వేదిక సూర్య ) జూన్ 25 :** రామన్నపేట మండలం లోని మండల పరిషత్ కార్యాలయం లో జిల్లా డిప్యూటీ సీఈఓ, శ్రీనివాస్ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు తొందరగా పూర్తి చేయించాలని,వన మహోత్సవం లో టార్గెట్ ప్రకారం గుంతలు తొందరగా తవ్వించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీ రాములు, ఏపీవో వెంకన్న, హోసింగ్ ఎ ఈ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో మ్యాథ్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**- 27న ఇంటర్వ్యూలు!**



**భువనగిరి /వార్త వేదిక సూర్య :-**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కేజీబీవీ బాలికల జూనియర్ కళాశాలలో పీజీసీఆర్టీ మ్యాథ్స్ సబ్జెక్టును బోధించడానికి గెస్ట్ ఫ్యాకల్టీ (గెస్ట్ లెక్చరర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి నాంకోటి చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హతలు - ఎంపిక విధానంపీజీ మ్యాథ్స్ సబ్జెక్టులో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆమె స్పష్టం చేశారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులకు ఇదే నెల 27వ తేదీన (జూన్ 27న) కళాశాలలో డెమో మరియు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు సమర్పించిన వారి సర్టిఫికెట్లను పరిశీలించి ఇంటర్వ్యూలు చేయనున్నారు. గతంలో బోధనా రంగంలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ఎంపికలో మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రత్యేకాధికారి పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు నిర్ణీత సమయానికి ఇంటర్వ్యూలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# ఓట్ల తొలగింపుతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- పల్లెల్లో ఓట్ల తొలగింపు పట్ల కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- సర్ పేరుతో ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని కుట్రలకు తెరలేపిన బీజేపీ
- ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూరు, జూన్ 25 ( వార్త వేదిక సూర్య):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఓట్ల తొలగింపుతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ విమర్శించారు. గురువారం మోత్కూరులో విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని సర్ పేరుతో దేశంలో కొత్త కుట్రలకు తెరలేపిందని, రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఓట్లను తొలగించి దొడ్డిదారిన అధికారం చేజిక్కించుకుంటుందని ఆరోపించారు. పశ్చిమబెంగాల్ లో సర్ పేరుతో దాదాపు 90 లక్షల ఓట్ల తొలగించిందని, దాంతోనే సీఎం మమతా బెనర్జీ ఓడిపోయారన్నారు. ఓట్ల చోరీకి పాల్పడింది సరిపోవడం లేదని సీట్ల చోరీకి కూడా పాల్పడుతుందని, మధ్యప్రదేశ్ లో రాజ్యసభ కు నామినేషన్ వేసిన మీనాక్షి నటరాజన్ నామినేషన్ పై కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి పోటీలో లేకుండా నామినేషన్ కు కుంటి సాకులు చెప్పి నామినేషన్ రద్దు చేయడం అన్యాయమన్నారు. లౌకిక వాదాన్ని నాశనం చేసి విషపూరితమైన మనువాదాన్ని తీసుకొచ్చి దేశాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేయాలనే కంకణం కట్టుకుందని ఆరోపించారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ అని, జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మ గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని, ఈ పోరాటంలో నెహ్రూ 14 నెలలు జైల్లో ఉన్నారని, మతం ముసుగు వేసుకున్న మోడీకి, అమిత్ షాకు దేశ స్వాతంత్రం, కాంగ్రెస్, దేశ నాయకుల గొప్పతనం ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. దేశంలో ప్రజలందరికీ మౌళిక సదుపాయాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనేనని, నెహ్రూ ప్రధానమంత్రిగా దేశ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ రంగంలో పెను మార్పులు తెచ్చారని, హైదరాబాద్ లో అగ్రికల్చర్ యూనివర్సిటీతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ ఐడిపిఎల్ , బిహెచ్ఈఎల్ లాంటి గొప్ప సంస్థలను స్థాపించారని తెలిపారు. స్వర్ణ దేవాలయంపై దాడి చేసిన సమయంలో భారతదేశం విచిన్నమైపోతుందని ఇందిరాగాంధీ జోక్యం చేసుకొని అక్కడ అల్లరి ముకాలను తరిమికొట్టి దేశ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారని తెలిపారు. శ్రీలంకలో దాడి చేసిన సమయంలో రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ బలిదానమైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఉపాధి హామీ పథకాన్ని సైతం పేరు మార్చి బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యంపై ప్రధాని మోడీ చేస్తున్న దాడిని ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదన్నారు. గ్రామాల్లో దళిత, మైనార్టీ , పేదల ఓట్లను తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, బిఎల్ ఓ లు సర్వే చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని, అక్రమంగా ఓట్లను తొలగించే కుట్రను అడ్డుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న గౌడ్, బీసు శ్రీకాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరసానిపల్లి సందీప్, స్థానిక నాయకులు పల్లపు సమ్మయ్య, సుంకిశాల అనిల్, ఎర్రవెల్లి కిరణ్ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- ఫ్యూచర్ సిటి డిసిపి శివం ఉపాధ్యాయ్**
**పాఠశాల యాజమాన్యం పిల్లలవట్ల ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి**



**మొయినాబాద్ మున్సిపాలిటీ 25 జూన్ ( వార్త వేదిక సూర్య )** ప్రభుత్వ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని పాఠశాలల్లో నడువుతున్న యాజమాన్యం వారి బస్సులను ప్రతి రోజు డ్రైవర్లను, క్లీనర్లనువరికి లించా లని ఫ్యూచర్ సిటి ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ్ అన్నారు. గురువారం ముండల వరిధిలోని నాగిరెడ్డిగూడ రెవెన్యూ పరిధిలో గలనుజాత ఇంటర్నేషనల్ పాఠశాలలో ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ్ తో పాటు ఏసీపీ చంద్రశేఖర్, సీఐ నతీష్, ట్రాఫిక్ బృందంతో కలిసి పాఠశాలను సందర్శించి బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసిపి ప్రతి బస్సు డ్రైవర్, క్లీనర్ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకోని సూచనలు, సలహాలు అందించారు. అదే విధంగా బస్సులకు సంబంధించిన పత్రాలను వరికి లించారు. బస్సు డ్రైవర్లు ఆయాలతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ బస్సులస్పీడ్ ఎంత ఉంటుందని డ్రైవర్ లకు సూచించారు. బస్సులకు వర్కిట్ చేసి టప్పుడే 60 స్పీడ్ లాక్ చేయబడుతుందని ఆనతో వివరించారు. విద్యార్థులవట్ల ప్రయాణంలో డ్రైవర్లు ఆజాగ్రత్త, సెల్ ఫోన్లు మాట్లాడవద్దు అని సూదించారు. ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే యాజమాన్యానిక పాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి పోలీసులకు దొరికితే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులను తీసుకువెళ్తున్న బస్సు డ్రైవర్లతో పాటు క్లీనర్లు పిల్లలను దింపేటప్పుడు, ఎక్కించుకుసేటప్పుడు జాగ్రత్తలుపాటించా అన్నారు. పిల్లలు దిగగానే వరుగులు తీస్తారని రోడ్డుపై వాహనాలు స్పీడ్గా వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతాయని సూదించారు. ఇందు కోసం ఆయాలు పిల్లలను దింపుతూ వారితో పాటు రోడ్డును దాటించాలని తెలియజేశారు. యజామాన్యం కూడా బస్సుల వట్ల డ్రైవర్లు, అటెండర్లపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ బస్సులతనిఖీల్లో ఏసీపీ చంద్రశేఖర్, సీఐ నతీష్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అనురాధా, ఏసో చంద్రశేఖర్, ఎస్సై ప్రభాకర్, ఏఎస్సై చందర్ నాయక్, పోలీసులు జగన్, శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

## 28న జరిగే కొడంగల్ జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపట్టిన యాత్రను విజయవంతం చేయండి

**మోత్కూరు, జూన్ 25 ( వార్త వేదిక సూర్య ):** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ముందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈనెల 28న చలో కొడంగల్ యాత్ర నిర్వహిస్తున్న ట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామారోజు వీరాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వరాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులు వేల సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఐసీ అండ.. మృతుడి భార్యకు రూ. 2 లక్షల చెక్కు ప్రదానం

**- జీవిత బీమాతోనే కుటుంబానికి ఆర్థిక భద్రత: ఏజెంట్ తోటకూరి లింగస్వామి**



**మోటకొండూరు (వార్త వేదిక సూర్య ):-** ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడ్డ ఓ నిరుపేద కుటుంబానికి జీవిత బీమా ఆసరాగా నిలిచింది. అనారోగ్యంతో మరణించిన వ్యక్తి నామినీకి రూ. 2 లక్షల డెత్ బెనిఫిట్ చెక్కును ఎల్ఐసీ అధికారులు, ఏజెంట్ అందజేశారు.మోటకొండూరు గ్రామానికి చెందిన బాల్దే ఉపేందర్ ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లి ఎన్టీఆర్ నగర్లో నివాసం ఉంటున్నాడు. మలక్‌పేట్ గంజ్‌లో హమాలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన కొద్ది కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో పడింది. అయితే, మృతుడు ఉపేందర్ పేరు మీద గతంలో ఎల్ఐసీ పాలసీ ఉండటంతో.. డెత్ బెనిఫిట్ కింద రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయల) జీవిత బీమా మంజూరైంది. ఈ చెక్కును మృతుడి భార్య, నామినీ అయిన బాల్దే ఉమకు ఎల్ఐసీ ఏజెంట్ తోటకూరి లింగస్వామి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఏజెంట్ లింగస్వామి మాట్లాడుతూ.. అనుకోని విపత్తులు ఎదురై కుటుంబ యజమాని దూరమైతే, ఆ కుటుంబాన్ని జీవిత బీమానే ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ నిరుపేద కుటుంబానికి బీమా డబ్బు ఎంతో అండగా నిలుస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జీవిత బీమా తీసుకోవడం ద్వారా తమ కుటుంబానికి భవిష్యత్తులో ఆర్థిక రక్షణ కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్లు సత్యనారాయణ, భాస్కర్ రెడ్డి, లక్ష్మీకాంత్ నాయక్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ జల్లి బాలరాజు, ఏజెంట్ లింగస్వామి మరియు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**- డిఇఓ బిక్షపతి**



**మోత్కూరు, జూన్ 25 ( వార్త వేదిక సూర్య):** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాదికారి బి.బిక్షపతి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్. ఓ. యాదమ్మకు సూచించారు. గురువారం డిఇఓ ఆ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, కూడిన భోజనం మెను ప్రకారం వడ్డించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల పరిసరాలను వంట గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సిహెచ్ యాదమ్మ, ఉపాధ్యాయులు సుజాత ,రేఖ, రమ్య ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**